# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :02 సంచిక : 105 పేజీలు :08 ఎడిటర్ వి శ్రీనివాసరావు గురువారం జులై 03 2025


## విధ్వంసమైన రాష్ట్రాన్ని తిరిగి

# వికాసం వైపు నడిపిస్తున్నాం

-కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటన

-దేశంలోనే కుప్పాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని స్పష్టీకరణ

-ఈ ఏడాదిలోనే కుప్పం చివరి ఆయకట్టుకు హంద్రీనీవా జలాలు

-స్వర్ణ కుప్పం ప్రాజెక్టు కింద రూ. 1292 కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభం

-అభివృద్ధి ద్వారా వచ్చిన ఆదాయంతోనే సంక్షేమం అమలు చేస్తామన్న చంద్రబాబు

2



తన నియోజకవర్గమైన కుప్పాన్ని దేశంలోనే ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. బుధవారం నాడు కుప్పంలో పర్యటించిన ఆయన, 'స్వర్ణ కుప్పం' ప్రాజెక్టులో భాగంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో మాట్లాడుతూ, విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని తిరిగి వికాసం వైపు నడిపిస్తున్నామని స్పష్టం చేశారు.కుప్పం నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నమైన హంద్రీనీవా నీళ్లను ఈ ఏడాదిలోనే అందిస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. రూ. 3,890 కోట్ల వ్యయంతో హంద్రీనీవా పనులను పూర్తి చేసి, నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు పారిస్తామని తెలిపారు.



# వైసీపీ రౌడీ రాజకీయాలను ప్రోత్సహిస్తోంది

-చిల్లర రాజకీయాలతో పాదయాత్ర చేస్తే జనం చెప్పులతో కొడతారన్న శబరి 2

-కదిరిలో సీబీఐ దాడులపై వైసీపీ సమాధానం చెప్పాలన్న ఎమ్మెల్యే కందికుంట

# కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం అందుతోంది



ఏపీలో లక్ష ఫామ్ పాండ్స్ నిర్మాణం పూర్తి..

రైతులకు అండగా నిలుస్తాం

: పవన్ కళ్యాణ్

-లక్ష వ్యవసాయ కుంటలను రైతులకు అందుబాటులోకి తెచ్చామన్న పవన్

-రైతుల సహకారంతోనే ఇది సాధ్యమయిందని ప్రశంస

2

## ఉనికి కోసం హరీశ్ రావు బనకచర్ల గురించి మాట్లాడుతున్నారు

బీఆర్ఎస్ లో అంతర్గత పోరు ఉందన్న పయ్యావుల

అనవసర వివాదాలు సృష్టించవద్దని హితవు



2

## బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు

# ఆరు నెలల జైలు శిక్ష

-కోర్టు ధిక్కరణ కేసులో అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ తీర్పు

-గతేడాది దేశం విడిచి వెళ్లిన తర్వాత హసీనాకు ఇదే తొలి శిక్ష

-మానవ హననం కేసులోనూ తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న హసీనా

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, అవామీ లీగ్ అధినేత్రి షేక్ హసీనాకు కోర్టు ధిక్కరణ కేసులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో ఆమెను దోషిగా తేల్చిన బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ (ఐసీటీ), బుధవారం ఆమెకు ఆరు నెలల జైలు శిక్ష విధించింది. దాదాపు ఏడాది క్రితం దేశంలో తీవ్ర నిరసనల మధ్య ఆమె ప్రభుత్వం కూలిపోయి, దేశం విడిచి వెళ్లిన తర్వాత ఒక కేసులో ఆమెకు శిక్ష పడటం ఇదే మొదటిసారి.ఢాకా ట్రిబ్యూన్ పత్రిక కథనం ప్రకారం, జస్టిస్ ఎండీ గోలాం మొర్తజా మొజుందర్ నేతృత్వంలోని అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్-1కు చెందిన ముగ్గురు సభ్యుల ధర్మాసనం ఈ సంచలన తీర్పును వెలువరించింది

2



# దమ్ముంటే ప్రజల్లోకి రండి: బొండా ఉమ

2



## ప్రభుత్వ ఆసుపత్రుల్లో

# కార్పొరేట్ వైద్యులు సేవలు అందించాలి!

-కార్పొరేట్ వైద్యులు నెలకు ఒకసారైనా ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవ చేయాలని విజ్ఞప్తి

కార్పొరేట్ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యులు తమ సామాజిక బాధ్యతగా ఏడాదికి కనీసం ఒక నెల రోజుల పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిరుపేదలకు సేవలు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. సామాన్య ప్రజలకు సేవ చేయడం ద్వారా వైద్య వృత్తిలో గొప్ప అనుభూతి, ఆత్మ సంతృప్తి లభిస్తాయని ఆయన అన్నారు.బుధవారం నాడు హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆసుపత్రి నూతన విభాగాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే ప్రాణాలు పోతాయనే అపోహను ప్రజల నుంచి తొలగించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

2




# నేరాలు చేస్తే అమెరికా పౌరులైనా వదలం...

-దేశం దాటిస్తాం: ట్రంప్



2

# కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం అందుతోంది

రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఫామ్ పాండ్స్ (వ్యవసాయ కుంటలు) నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తెచ్చినట్టు వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా తెలిపారు. ఈ వ్యవసాయ కుంటలు కరవు పరిస్థితుల్లో కూడా రైతులకు ఆసరాగా నిలుస్తాయని పవన్ పేర్కొన్నారు. వీటి నిర్మాణం ద్వారా నిస్సారమైన భూములకు సైతం జీవం పోయవచ్చని, భూగర్భ జలాల మట్టం పెరగడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. ఈ ఫామ్ పాండ్స్ వల్ల ఇప్పటివరకు సుమారు 1 టీఎంసీ నీటిని నిల్వ చేసే సామర్థ్యం పెరిగిందని, అదే సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ శ్రామికులకు పని కల్పించినట్టు అయిందని ఆయన తెలిపారు.

రైతుల సహకారంతోనే ఈ బృహత్కార్యం సాధ్యమైందని పవన్ అన్నారు. వ్యవసాయ కుంటల ఆవశ్యకతను గ్రహించి, తమ పొలాల్లో వాటిని తవ్వించుకోవడానికి ముందుకు వచ్చిన రైతులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా, ఈ యజ్ఞంలో పాలుపంచుకున్న గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి మొదలుకొని క్షేత్రస్థాయి సహాయకుల వరకు సిబ్బందికి, ఉపాధి హామీ కూలీలకు ఆయన పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందుతోందని పవన్ పేర్కొన్నారు. ఇందుకు గాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ వైద్యులు సేవలు అందించాలి!

ఇందులో భాగంగా కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామని తెలిపారు. వందేళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా ఆసుపత్రికి 30 ఎకరాల స్థలంలో రూ. 3 వేల కోట్ల వ్యయంతో అధునాతన భవనాన్ని నిర్మిస్తున్నామని వెల్లడించారు. అలాగే, నిమ్స్‌లో మరో 2 వేల పడకల విభాగాన్ని ప్రారంభించనున్నట్లు చెప్పారు. వీటితో పాటు వరంగల్, అల్వాల్, ఎల్‌బీ నగర్, సనత్‌నగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న ఆసుపత్రులతో కలిపి వచ్చే డిసెంబర్ 9 నాటికి రాష్ట్రంలో కొత్తగా 7 వేల పడకలను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించినట్లు వివరించారు.

**కొత్త వేదిక ఏర్పాటుకు సూచన**

కార్పొరేట్ రంగంలో, విదేశాల్లో స్థిరపడిన వైద్యులు రాష్ట్రంలో సేవలు అందించాలనుకున్నా, అందుకు సరైన వేదిక లేదని ముఖ్యమంత్రి అన్నారు. "అమెరికాలో స్థిరపడిన మన రాష్ట్ర వైద్యులు ఇక్కడికి వచ్చినప్పుడు వారి సేవలను వినియోగించుకోవడానికి ప్రస్తుతం ఒక ప్లాట్‌ఫామ్ లేదు. అలాంటి వారికోసం ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించాం" అని ఆయన తెలిపారు. ఈ వేదిక ద్వారా కార్పొరేట్ వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రులతో అనుసంధానమై పేదలకు సేవ చేసే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.

**ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్యత**

ప్రజలపై వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు తాము అధికారంలోకి రాగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 2 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచామని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) కింద ఇప్పటివరకు రూ. 1,400 కోట్లు పేదల వైద్యం కోసం ఖర్చు చేశామన్నారు. విద్య, వైద్య రంగాలకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, బడ్జెట్‌లో వైద్య రంగానికి రూ. 11,500 కోట్లు, విద్యారంగానికి రూ. 21 వేల కోట్లు కేటాయించామని వివరించారు.

**మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి**

రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల్లో ఉన్న కోటి మంది మహిళల ఆరోగ్య వివరాలతో హెల్త్ ప్రొఫైల్స్ తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. మహిళల్లో క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని, నివారణ చర్యల్లో భాగంగా వారందరికీ ప్రత్యేక ఐడీ నంబర్‌తో కూడిన హెల్త్ కార్డులు జారీ చేస్తామని అన్నారు.

క్యాన్సర్ చికిత్సలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన డాక్టర్ నోరి దత్తాత్రేయుడును రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌లో ఆరోగ్య రంగానికి ఒక ప్రత్యేక అధ్యాయాన్ని కేటాయించామని, డాక్టర్ నాగేశ్వర రెడ్డి వంటి నిపుణుల భాగస్వామ్యం కూడా తీసుకుంటామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఏఐజీ ఆసుపత్రి సేవలను ముఖ్యమంత్రి అభినందించారు. ప్రపంచవ్యాప్తంగా 65 దేశాల నుంచి రోగులు చికిత్స కోసం ఏఐజీకి రావడం రాష్ట్రానికే గర్వకారణమని కొనియాడారు. మన నర్సులకు జపాన్‌లో మంచి డిమాండ్ ఉన్నందున, వారికి జపనీస్ భాషలో శిక్షణ ఇప్పించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

# నేరాలు చేస్తే అమెరికా పౌరులైనా వదలం... దేశం దాటిస్తాం: ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. తీవ్రమైన నేరాలకు పాల్పడే అమెరికా పౌరులను కూడా దేశం నుంచి బహిష్కరించాలనే కొత్త ఆలోచనను ఆయన తాజాగా బయటపెట్టారు. అయితే, ఈ ప్రతిపాదన రాజ్యాంగ విరుద్ధమయ్యే అవకాశం ఉందని న్యాయ నిపుణులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఫ్లోరిడా ఎవర్‌గ్లేడ్స్‌లోని వలసదారుల నిర్బంధ కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. అమెరికా పౌరసత్వం పొందిన కొందరు తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. "వారు మన దేశానికి కొత్త కాదు, చాలా కాలంగా ఇక్కడే ఉంటున్నారు. వారిలో చాలామంది ఇక్కడే పుట్టారు. నిజం చెప్పాలంటే, వాళ్లను కూడా ఇక్కడి నుంచి తరిమికొట్టాలని నేను భావిస్తున్నాను. బహుశా ఇదే మా తదుపరి పని కావచ్చు" అని ఏబీసీ న్యూస్ కథనం ప్రకారం ట్రంప్ వ్యాఖ్యానించారు. అయితే, తన ప్రతిపాదనకు చట్టపరమైన వెసులుబాటు ఉందో లేదో తనకు కచ్చితంగా తెలియదని ట్రంప్ అంగీకరించడం గమనార్హం. "చట్టపరంగా మాకు ఆ హక్కు ఉందో లేదో తెలుసుకోవాలి. ఒకవేళ ఆ అధికారం ఉంటే మాత్రం, ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా ఆ పని చేస్తాను. ప్రస్తుతం దానిపైనే మేం దృష్టి సారించాం" అని ఆయన స్పష్టం చేశారు. ట్రంప్ వ్యాఖ్యలకు కొన్ని వారాల ముందే, ఆయన నియమించిన సహాయ అటార్నీ జనరల్ బ్రెట్ షుమేట్ ఒక మెమో జారీ చేశారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ఉన్న కేసుల్లో పౌరసత్వం రద్దు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన యూఎస్ అటార్నీలను ప్రోత్సహించారు. ముఖ్యంగా వేధింపులు, యుద్ధ నేరాలు, మానవ అక్రమ రవాణా, మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడిన వారిని లక్ష్యంగా చేసుకోవాలని ఆ మెమోలో పేర్కొన్నారు. మరోవైపు, నేరాలకు పాల్పడ్డారనే కారణంతో, అమెరికా గడ్డపై సహజంగా జన్మించిన లేదా సహజ పౌరసత్వం పొందిన వారిని దేశం నుంచి బహిష్కరించడం రాజ్యాంగంలోని ఎనిమిదో సవరణను ఉల్లంఘించడమే అవుతుందని న్యాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. క్రూరమైన, అసాధారణ శిక్షలను ఈ సవరణ నిషేధిస్తుందని వారు గుర్తు చేస్తున్నారు. వర్జీనియా యూనివర్సిటీకి చెందిన న్యాయశాస్త్ర ప్రొఫెసర్ అమండా ఫ్రాస్ట్ మాట్లాడుతూ, "పౌరసత్వం పొందే ప్రక్రియలో మోసానికి పాల్పడటం లేదా దేశద్రోహం వంటి నిర్దిష్ట సందర్భాల్లో మాత్రమే సహజ పౌరుల హోదాను రద్దు చేయగలరు. అంతేకానీ, సంబంధం లేని నేరాలను కారణంగా చూపి ఒకరి పౌరసత్వాన్ని రద్దు చేసి, వారిని దేశం నుంచి బహిష్కరించడం కుదరదు" అని ఏబీసీ న్యూస్‌కు వివరించారు. ట్రంప్ సందర్శించిన ఈ నిర్బంధ కేంద్రాన్ని, కఠిన వలస విధానాల కారణంగా విమర్శకులు 'అలిగేటర్ అల్కాట్రాజ్' అని పిలుస్తుండగా, ట్రంప్ మాత్రం ఆ వివాదాన్ని పట్టించుకోకుండా తన పర్యటనను పూర్తి చేశారు.

# గుడ్లూరులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ప్రారంభించిన కూటమి నాయకులు

గుడ్లూరు,

ఉమ్మడి ప్రకాశం జిల్లా కందుకూరు నియోజకవర్గం గుడ్లూరు మండల కేంద్రము లో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా కందుకూరు కూటమి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలు మేరకు మండల టిడిపి అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు ఆద్వర్యంలో కూటమి నాయకులు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంను లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు తన సందేశాన్ని ఇస్తూ మా కందుకూరు అభివృద్ధి ప్రదాత ప్రజా సంక్షేమం కోసం నిరంతరం తపించే మన మంచి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆశయాలు లక్ష్యాలు కొనసాగేలా ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలను అందించే భాధ్యత కూటమి ప్రభుత్వం తరఫున ఖచ్చితంగా అమలు చేస్తాం. గత వైకాపా ప్రభుత్వ కాలంలో కేవలం బటన్ నొక్కుడు పేరుతో పప్పు బెల్లాలు కొంతమంది కి చేర్చారే గానీ ప్రజలందరికీ న్యాయం ఏమాత్రం జరుగక పోవడమే కాకుండా అభివృద్ధి ఊసే లేదు. నేడు అలాకాకుండా ఒక విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో నిజాయితీకి మారుపేరైన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దేశ అభివృద్ధి ప్రదాత నరేంద్రమోడీ ఉత్తమ కలయిక వల్ల ప్రజలందరి దీవెనలతో మంచి ప్రభుత్వం ఏర్పాటు



చేసుకున్నాం. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటి గా ప్రాధాన్యత క్రమంలో అమలు చేస్తున్నాం. ఇటీవల సరైన సమయంలో తల్లికి వందనం పేరుతో ఇంట్లో చదువుకునే ప్రతి బిడ్డకు లబ్ధి చేకూరింది. ఇలా ప్రతి ప్రభుత్వ పథకం అర్హులైన లబ్ధిదారులకు అందేలా కూటమి ప్రభుత్వం తరఫున చర్యలు తీసుకుంటామని నాగరాజు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు జొన్నలగడ్డ రమణమ్మ గ్రామ సర్పంచ్ పాలకీర్తి శంకర్ మండల జనసేన నాయకులు మూలగిరి శ్రీనివాస్ అన్నంగి చలపతి బిజెపి మండల అధ్యక్షుడు ఇన్నమూరి ప్రమీల సుధాకర్ గ్రామ టీడీపీ అధ్యక్షుడు ఉన్నం వెంకటేశ్వర్లు , పువ్వాడి వేణు ,రావూరి వేణు , దామా వెంకటేశ్వర్లు,మేకపోతుల రాఘవయ్య , ఉమ్మనేని సుబ్బారావు, మేకల మాల్యాద్రి తదితర టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# విధ్వంసమైన రాష్ట్రాన్ని తిరిగి వికాసం వైపు నడిపిస్తున్నాం

"అభివృద్ధి చేసే వారికే సంక్షేమం గురించి మాట్లాడే హక్కు ఉంటుంది. అప్పులు తెచ్చి సంక్షేమం చేస్తామనడం సరైన పరిపాలన కాదు," అని ఆయన అన్నారు. అభివృద్ధి ద్వారా ఆదాయాన్ని సృష్టించి, దానిని సంక్షేమ పథకాలకు ఖర్చు చేయడమే సరైన ఆర్థిక విధానమని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం గత ఏడాదిగా ఇదే పాలసీని అనుసరిస్తోందని వివరించారు. 'స్వర్ణ కుప్పం' ప్రాజెక్టు కింద నియోజకవర్గంలో మొత్తం రూ. 1292 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. ఇప్పటికే రూ. 125 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా నియోజకవర్గంలోని రహదారులన్నింటినీ సీసీ, బీటీ రోడ్లుగా మార్చనున్నామని, రాష్ట్రవ్యాప్తంగా గుంతలు లేని రహదారులను నిర్మించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతోనే ఏడాదిగా సుపరిపాలన అందిస్తున్నామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మహిళల కోసం 'దీపం 2.0' పథకాన్ని ప్రస్తావించారు. గతంలో తాము ప్రవేశపెట్టిన 'దీపం' పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు అందిస్తే, ఇప్పుడు 'దీపం 2.0' ద్వారా అర్హులైన మహిళలందరికీ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని చెప్పారు. దీనివల్ల కుప్పం నియోజకవర్గంలోని ప్రతి ఇంటిలోనూ వంట గ్యాస్ అందుబాటులోకి వచ్చిందని చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. సుపరిపాలనలో భాగంగానే ప్రజల ముందుకు వచ్చానని, ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటానని ఆయన స్పష్టం చేశారు.

# వైసీపీ రౌడీ రాజకీయాలను ప్రోత్సహిస్తోంది

వైసీపీ అధినేత జగన్ పై టీడీపీ నేతలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్.. వైసీపీ విధానాలపై, జగన్‌పై వేర్వేరు కార్యక్రమాల్లో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం దామగట్ల గ్రామంలో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఎంపీ బైరెడ్డి శబరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, వైసీపీ రౌడీ రాజకీయాలను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. "గడిచిన ఐదేళ్లలో ప్రజలకు ఏం చేశారో చెప్పాలి. అది చేయకుండా చిల్లర రాజకీయాలతో పాదయాత్ర అంటూ వస్తే ప్రజలే చెప్పులతో కొడతారు" అని జగన్‌ను ఉద్దేశించి తీవ్రంగా హెచ్చరించారు. జగన్ ఐదేళ్ల పాలనలో చేయలేని అభివృద్ధిని, తమ కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలోనే చేసి చూపించిందని శబరి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళుతున్నామని, ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తోందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ కూడా పాల్గొన్నారు. మరోవైపు, శ్రీ సత్యసాయి జిల్లా కదిరిలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కూడా వైసీపీపై విమర్శలు చేశారు. స్థానికంగా జరిగిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కదిరిలో వైసీపీ నేతలపై జరుగుతున్న సీబీఐ దాడుల గురించి ప్రస్తావించారు. "దేశవ్యాప్తంగా 33 ప్రాంతాల్లో సీబీఐ సోదాలు చేస్తుంటే, అందులో కదిరి వైసీపీ నేతలు ఉండటం సిగ్గుచేటు" అని ఆయన ఎద్దేవా చేశారు.

# బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఆరు నెలల జైలు శిక్ష

. ఇదే కేసులో సంబంధం ఉన్న గైబంధా ప్రాంతానికి చెందిన షకీల్ ఆకంద్ బుల్బుల్‌కు కూడా రెండు నెలల జైలు శిక్ష విధించినట్లు ట్రైబ్యునల్ స్పష్టం చేసింది. షేక్ హసీనా ప్రస్తుతం కేవలం కోర్టు ధిక్కరణ కేసులోనే కాకుండా, అంతకంటే తీవ్రమైన ఆరోపణలను కూడా ఎదుర్కొంటున్నారు. గత ఏడాది తన ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన భారీ నిరసనల సమయంలో అమానవీయ రీతిలో నేరాలకు పాల్పడ్డారంటూ ఆమెపై అధికారికంగా అభియోగాలు నమోదయ్యాయి. నిరసనకారులపై షేక్ హసీనా 'పద్ధతి ప్రకారం దాడులు' చేయించారని ఐసీటీ చీఫ్ ప్రాసిక్యూటర్ మహమ్మద్ తాజుల్ ఇస్లాం ఆరోపించారు. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కార్యాలయం నివేదిక ప్రకారం, 2024 జూలై 15 నుంచి ఆగస్టు 15 మధ్య జరిగిన ఆ హింసాత్మక ఘటనల్లో సుమారు 1,400 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అంచనా. అయితే, తనపై మోపిన అన్ని ఆరోపణలను షేక్ హసీనా మొదటి నుంచి ఖండిస్తూ వస్తున్నారు. ఈ ఆరోపణలపై వాదనలు వినిపిస్తామని ఆమె తరఫు న్యాయవాది అమీర్ హుస్సేన్ మీడియాకు తెలిపారు. 2024 ఆగస్టులో దేశవ్యాప్త ఆందోళనలతో అవామీ లీగ్ ప్రభుత్వం అనూహ్యంగా కూలిపోవడంతో షేక్ హసీనా బంగ్లాదేశ్ విడిచిపెట్టి భారతదేశానికి చేరుకున్నట్టు కథనాలు వచ్చాయి.

# ఉనికి కోసం హరీశ్ రావు బనకచర్ల గురించి మాట్లాడుతున్నారు.

బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని బీఆర్ఎస్ కేవలం రాజకీయ లబ్ధి కోసమే తెరపైకి తెచ్చిందని ఏపీ మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్రంగా విమర్శించారు. బీఆర్ఎస్ లో నెలకొన్న అంతర్గత పోరులో భాగంగానే కొందరు నేతలు తమ ఉనికిని కాపాడుకోవడానికి ఈ వివాదాన్ని సృష్టిస్తున్నారని ఆరోపించారు. అనంతపురంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

బనకచర్ల ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు చేస్తున్న విమర్శల వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయని పయ్యావుల అన్నారు. "బీఆర్ఎస్ లో అంతర్గత సమస్యలు నడుస్తున్నాయి. అందులో భాగంగానే హరీశ్ రావు తన ఉనికిని చాటుకోవడానికి బనకచర్ల అంశాన్ని వాడుకుంటున్నారు. ఇది పూర్తిగా ఆయన సృష్టిస్తున్న రాజకీయ డ్రామా. మిగతా నేతలు కూడా ఆయన ట్రాప్‌లో పడి మాట్లాడుతున్నారు" అని పయ్యావుల వివరించారు. ఇదే అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్కడా స్పందించకపోవడాన్ని ఆయన ప్రస్తావిస్తూ, ఇది వారి అంతర్గత గొడవేనని స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి నష్టమూ వాటిల్లదని మంత్రి పయ్యావుల కేశవ్ హామీ ఇచ్చారు. "కిందకు వృథాగా పోయే నీటిని మాత్రమే వాడుకుంటున్నాం. దీనివల్ల ఎగువ రాష్ట్రాలకు ఏమాత్రం ఇబ్బంది ఉండదు. ఈ విషయం తెలిసి కూడా కేవలం రాజకీయ ఉద్దేశాలతోనే బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారు" అని ఆయన అన్నారు.

గతంలో తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను కూడా పయ్యావుల ఈ సందర్భంగా గుర్తుచేశారు. "రాయలసీమకు గోదావరి జలాలు రావాలని గతంలో కేసీఆర్ స్వయంగా చెప్పలేదా?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇప్పుడు ఆయన పార్టీ నేతలే అందుకు విరుద్ధంగా మాట్లాడటం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని పయ్యావుల విమర్శించారు. అనవసర వివాదాలు సృష్టించి రెండు రాష్ట్రాల మధ్య అపోహలు పెంచవద్దని ఆయన హితవు పలికారు.

# సుపరిపాలనలో కూటమి ప్రభుత్వానికి

# కొత్త బెంచ్ మార్క్

## -67 లక్షల మందికి తల్లికి వందనం-64 లక్షల మందికి పెన్షన్లు

## -ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీల అమలులో మిన్న-ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

బల్లికురవ, శుభోదయం న్యూస్ : సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో కొత్త బెంచ్ మార్క్ రూపొందించిందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని బల్లికురవ మండలం బల్లికురవ గ్రామం లో బుధవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెలుగు దేశం కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఎస్ఆర్ నిధులతో 16 తోపుడు బళ్లు చిరు వ్యాపారులకు, 8 ట్రై స్కూటీలను దివ్యాంగులైన లబ్ధిదారులకు అందజేశారు. ఆ తరువాత ఎస్సీ, బీసీ కాలనీలతో పాటు మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో మంత్రి గొట్టిపాటి పర్యటించారు. ఈ క్రమంలో మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలో అందించిన సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలతో మాట్లాడి పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల అమలులో చిన్ని చిన్న సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే పరిష్కరించి లబ్ధిదారులకు సత్వర న్యాయం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా.

సుపరిపాలనకు సంబంధించి సంక్షేమ పథకాల అమలులో ఆంధ్రప్రదేశ్ కొత్త బెంచ్ మార్క్ సృష్టించిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా వేల కోట్ల రూపాయిలను సంక్షేమానికి ఖర్చు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే లక్ష్యంతో రాష్ట్రంలోని 67 లక్షల మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.15,000 చొప్పున తల్లికి వందనం అందించామన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కేవలం 42 లక్షల మందికి మాత్రమే



అమ్మ ఒడి పథకం అందేదని చెప్పారు. అదే విధంగా సామాజిక భద్రతా పెన్షన్ల విషయంలోనూ ఏ రాష్ట్రంలో లేని విధంగా 64 లక్షల మంది లబ్ధిదారులకు ఏడాదికి రూ.34,000 కోట్లు వెచ్చించి పెన్షన్లను పంపిణీ చేస్తున్నట్లు మంత్రి వివరించారు. వెయ్యి రూపాయిలు పెంచడానికి గత ప్రభుత్వానికి ఐదేళ్లు పట్టిందని మంత్రి గొట్టిపాటి ఎద్దేవా చేశారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజుల వ్యవధిలోనే రూ.3 వేల పెన్షన్ ను రూ. 4 వేలు చేయడంతో పాటు దివ్యాంగులకు రూ.10 వేలు ఇస్తున్నామని తెలిపారు. పూర్తిగా మంచానికే పరిమితమైన రోగులకు నెలకు రూ.15,000 అందిస్తున్నామన్నారు. దీపం పథకం కింద అర్హులకు మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లను అందిస్తున్నట్లు తెలిపారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోనే ఇప్పటి వరకు సుమారు రూ.50 కోట్లతో రోడ్లు నిర్మించినట్లు వెల్లడించిన మంత్రి గొట్టిపాటి... గ్రామీణ ప్రాంతాల్లోనూ సీసీ రోడ్లుతో పాటు తారు రోడ్లు కూడా నిర్మించామన్నారు.

వేధింపులతో పెట్టుబడిదారుల పరార్.

ఒక్క అవకాశం అంటూ అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వ చర్యలతో ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి ఆమడ దూరంలో ఆగిపోయిందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. అభివృద్ధిలో



రాష్ట్రం 25 సంవత్సరాలు వెనక్కి పోయిందన్నారు. గత ప్రభుత్వ వేధింపులతో ఎందరో పెట్టుబడిదారులు రాష్ట్రం నుంచి పారిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి పరిస్థితుల్లో అధికారంలోకి కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పారిశ్రామికవేత్తల్లో విశ్వాసం నింపి తిరిగి పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పెట్టుబడిదారుల్లో మరలా నమ్మకం కలిగించి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా యువనేత లోకేష్ అనేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వ్యాపారవేత్తలకు రాయలసీమ, అనంతపురం వంటి జిల్లాలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. పెట్టుబడిదారులకు పూర్తి భరోసా కల్పిస్తామని చెప్పారు. దీనితో తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు ధీటుగా ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధిలో పోటీ పడే విధంగా చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి వివరించారు. లోకేష్ పాదయాత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి 16,300 టీచర్ పోస్టులను కూడా భర్తీ చేస్తున్నామని తెలిపారు. వీటితో పాటు 20 లక్షల ప్రైవేటు ఉద్యోగాల కల్పనకు కూడా అవసరం అయిన అన్ని చర్యలూ తీసుకున్నామన్నారు.

సంక్షేమం, అభివృద్ధి ప్రధాన ఎజెండాగా.




ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి ప్రధాన ఎజెండాగా ముందుకు వెళ్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ వివరించారు. పథకాల అమలు, ప్రజల సంతృప్త స్థాయిలకు సంబంధించి అధికారులు కీలకంగా వ్యవహరించాలన్నారు. గత ప్రభుత్వ విధానాలతో ఆర్థిక వ్యవస్థ కుదేలైనా ఎన్నికల హామీలను అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్ తో పాటు మిగిలిన పథకాలనూ త్వరలోనే లబ్ధిదారులకు అందిస్తామన్నారు. అర్హులైన లబ్ధిదారులు అందరికీ క్షేత్ర స్థాయి వరకు పథకాలు అమలయ్యేలా సంక్షేమ ఫలాలు అందేలా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో ప్రజలకు సహకరించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో బల్లికురవ మండల సీనియర్ నాయకులు గొట్టిపాటి లక్ష్మయ్య, కిషోర్, అనిల్, నార్నే వీరేంద్ర, బెల్లంకొండ సుబ్బారావు, పావులూరి మోహన్ రావు, నాగబోయిన నాగరాజు, ధూళిపాల రాకేష్, కట్ట రాఘవేంద్ర, ఐటీడీపీ సభ్యులు గోగినేని సతీష్ బాబు, బల్లికురవ మండల ప్రచార కార్యకర్త గంగవరపు కాశిరావు కూటమి కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖడ్గ యుద్ధంలో ఆదరగొట్టిన ఏకత్వా విద్యార్థులు




వీరులపాడు మండలం,

శుభోదయం న్యూస్ : వీరులపాడు మండలం పొన్నవరం గ్రామంలో గత సంవత్సర కాలం నుండి ఏకత్వా పాఠశాల కేంద్రంగా కోచ్ విజయ్ కుమార్ గోగులమూడి శిక్షణలో శిక్షణ పొందిన విద్యార్థులు జిల్లా స్థాయి ఫెన్సింగ్ పోటీల్లోనే కాకుండా రాష్ట్ర స్థాయిలోని వివిధ విభాగాలలో జరిగిన పోటీల్లో కూడా పాల్గొని సత్తా చాటి జాతీయ ఫెన్సింగ్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ఉప ప్రధాన ఉపాధ్యాయులు ఐశ్వర్య సాంబశివన్ బుధవారం తెలిపారు. వీరు ఇటీవల విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలోని డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ హాల్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో విజేతలుగా నిలిచి నాసిక్ పట్టణం, మహారాష్ట్రలో జరగబోయే తొమ్మిదవ జాతీయ ఫెన్సింగ్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ డైరెక్టర్ డాక్టర్ అమరనేని మనోజ్ పాల్గొని జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ ఫెన్సింగ్ క్రీడ అనేది ఒక పోరాట క్రీడ అని ఇటువంటి క్రీడలో తమ పాఠశాల విద్యార్థులు రాణించి విజేతలుగా నిలవడం ఎంతో గర్వకారణంగా ఉందని అన్నారు. బాలికల ఆత్మరక్షణకు అండగా నిలిచే ప్రత్యేక క్రీడ ఇది. కరాటే, తైక్వాండో వంటి క్రీడల ద్వారా ఆడపిల్లలకు రక్షణ ఉంటుందని తల్లిదండ్రులు భావిస్తున్నారు. ఇలాంటి కోవకు చెందిన ఆటే ఫెన్సింగ్ అని అన్నారు. ఈ సందర్భంగా ఎంతోమంది విద్యార్థులకు ఉత్తమ శిక్షణ ఇచ్చి జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్న పాఠశాల వ్యాయామ విద్య విభాగాధిపతి విజయ్ కుమార్ గోగులమూడిని ప్రత్యేకంగా అభినందించారు

## పరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి....

## నేడు సైదాపురంకు ఎమ్మెల్యే రాక



నెల్లూరు, జిల్లా ప్రతినిధి - శ్రీనివాసులు శుభోదయం న్యూస్ ( సైదాపురం ): నెల్లూరు జిల్లా సైదాపురం మండలానికి గురువారం వెంకటగిరి శాసనసభ్యులు ఎమ్మెల్యే కురుకుండ్ల రామకృష్ణ సైదాపురం మండలం దేవర వేమూరు,కట్టుబడి పల్లి గ్రామాలకు మధ్యాహ్నం మూడు గంటల సమయంలో పరిపాలన తొలి అడుగు కార్య క్రమానికి రానున్నట్లు సైదాపురం మండల ఎంపీడీవో తెలిపారు.

## త్వరలోనే సాటివారికి సహాయపడే దిశగా ప్రణాళిక సిద్ధం ఏకశిరి నరసింహారావు



(శుభోదయం న్యూస్) : బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం గిరిజనుల యానాది సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఏకశిరి నరసింహారావు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో ఒక మంచి ప్రణాళికతో ప్రజాసంఘాల ఐక్యతతో ఆపదలో ఉన్న వారిని ఆదుకొనటానికి ఒక ట్రస్టు ఏర్పాటు చేసి సాటివారికి సహాయపడే దిశగా ప్రయాణం చేయడానికి సిద్ధంగా ఉన్నామని,ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, మురళి గౌడ్, బీసీ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ మాచవరం శ్రీనివాసులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు,



## కర్మ క్రియల కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి నియోజకవర్గంలోని కర్మ క్రియల కార్యక్రమాల్లో పాల్గొన్నారు, తొట్టంబేడు మండలం పోయ్య గ్రామం కేబుల్ ఆపరేటర్ ఉన్నం హరినాథ్ సతీమణి ఉన్నం సామ్రాజ్యం ఇటీవల మరణించారు వారి కర్మ క్రియల్లో మాజీ ఎమ్మెల్యే పాల్గొని సంతాపం తెలియజేశారు, శ్రీకాళహస్తి పట్టణం శ్రీరాం నగర్ కాలనీ రాజేంద్ర సతీమణి జయలక్ష్మి కర్మ క్రియల్లో పాల్గొని పూలమాలవేసి నివాళు లర్పించారు,బూడిదమిట్ట మద్దిన బాలాజి తండ్రి మద్దిన జయరామయ్య కర్మ క్రియలలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ధన, శ్రీకాళహస్తి నియోజకవర్గ వైయస్సార్సీపి యువజన సంఘం అధ్యక్షుడు శ్రీవారి సురేష్, దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమున్న రాయల్,మాజీ కౌన్సిలర్ కంటా ఉదయ్ కుమార్ ,తదితరులు సంతాపం తెలియజేశారు.

## శనీశ్వర స్వామి తైలాభిషేకానికి విరాళం

శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి దాతలు చెరుకూరి కృష్ణమూర్తి, మేనేజింగ్ డైరెక్టర్, విష్ణు బేరియం ప్రైవేట్ లిమిటెడ్, ఊరందూరు వారు శనీశ్వర స్వామి తైలాభిషేకం నిమిత్తము రూ.1,09,500/- చెక్కును దేవస్థాన కార్యనిర్వాహణాధికారి టి.బాపిరెడ్డికి అందజేశారు. అనంతరం దాతలను శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు, మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద వేద పండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు,ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : యార్లగడ్డ





గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : ప్రజా సంక్షేమం లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ తెలిపారు. నియోజకవర్గం కేంద్రమైన గన్నవరం గౌడపేటలో బుధవారం ఉదయం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌడపేట లో పర్యటించిన యార్లగడ్డ ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సంవత్సర కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్రంలో అధ్వాన్నంగా ఉన్న రహదారుల పై గుంటలు పుద్చే కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఈ సంవత్సరకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ.12 వేల కోట్లు ఖర్చు చేసి 20వేల కిలోమీటర్ల రోడ్లను బాగు చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన చెత్త పన్నును రద్దుచేసి ప్రజలకు పోరాట కలిగించిన సంగతి గుర్తు చేశారు. 8.50 లక్షల మంది రైతుల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ. 13.5 వేల కోట్లు చెల్లించామన్నారు. రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకాన్ని ఈ నెలలోనే అమలు చేస్తామన్నారు. వచ్చే నెల నుంచి రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ముందుగా పాత గన్నవరం లోని శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ ఆలయంలో యార్లగడ్డ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, టిడిపి టౌన్ పార్టీ ప్రసిడెంట్ జస్తి శ్రీధర్, బి ఎలా ఏ లు మోదుగుముడి వేణు, మోదుగుముడి సత్యనారాయణ, యూనిట్ ఇన్ ఛార్జ్ పల్లగాని కోటి, ఆళ్ల గోపాలకృష్ణ, మేడేపల్లి రామ, బోడపాటి రవి, కొమ్మరాజు సుధీర్, దయ్యాల రాజేశ్వరరావు, గొడ్డళ్ళ చిన్న రామారావు, అల్లా గోపాల కృష్ణ, పడమటి రంగారావు, పొదిలి లలిత, మూల్పూరి సాయి కళ్యాణి పరుచురి నరెష్ తదితరులు పాల్గొన్నారు.

## "జాతీయ ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ కు తేజోన్మయి ఎంపిక "

గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) :జాతీయ ఫెన్సింగ్ (కత్తి సాము) ఛాంపియన్ షిప్ అండర్ 12 కు గన్నవరం చైతన్య స్పోర్ట్స్ క్లబ్ కు చెందిన కోట తేజోన్మయి ఎంపికైనట్లు క్లబ్ ప్రధాన కార్యదర్శి, శిక్షకులు ధనియాల నాగరాజు బుధవారం నాడు పత్రికలకు తెలిపారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ అంతర జిల్లాల అండర్ 12 ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో తేజోన్మయి కృష్ణా జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించి కాంశ్య పతకం సాధించినట్లు ఆయన తెలిపారు. ప్రతిభ కనబరిచిన ఈ క్రీడాకారిణి ని రాష్ట్ర సెలక్షన్ కమిటీ జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపిక చేసినట్లు కోచ్ నాగరాజు తెలిపారు.ఈ నెల 5 వ తేదీ నుండి మహా రాష్ట్ర రాష్ట్రం నాసిక్ లో జరుగబోయే జాతీయ స్థాయి ఫెన్సింగ్ అండర్ 12 ఛాంపియన్ షిప్ పోటీలకు తేజోన్మయి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టు శాబర్ విభాగం నుండి ప్రాతినిద్యం వహిస్తుందని ధనియాల వివరించారు.కాగా గన్నవరం వి.యస్. సెయింట్ జాన్స్ స్కూల్ లో 6 వ తరగతి చదువుతున్న తేజోన్మయి గతంలో అండర్ 10 విభాగంలో భువనేశ్వర్ లో జరిగిన జాతీయ స్థాయి ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ లో పాల్గొని రాణించింది.చక్కటి క్రీడా నైపుణ్యం ప్రదర్శించిన తేజోన్మయి ని ఆమెకు శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన ధనియాల నాగరాజును ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ సంఘం కార్యదర్శి కే.పి రావు, కృష్ణా జిల్లా ఫెన్సింగ్ సంఘం కార్యదర్శి నాగం సతీష్ బాబు అభినందనలు తెలిపారు. అలాగే గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య నాగేశ్వరావు,గన్నవరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ గరికపాటి శివ శంకర్, పి.ఆర్.కే ఫౌండేషన్ చైర్మన్ పారా రామకృష్ణ, జడ్ పి సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్ రాణి, గన్నవరం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కే.వి.ఆర్.కిషోర్ సెయింట్ జాన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ అభినందించారు.



# ఏడాదిలో చేసింది ప్రతి ఇంటికి వెళ్లి వివరిస్తాం

## - బొజ్జల సుధీర్ రెడ్డి

తొట్టంబేడు, రిపోర్టర్ బాబు,(శుభోదయం న్యూస్): ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తొట్టంబేడు మండలంలోని చిన్న సింగమాల వీరభద్ర స్వామినీ దర్శించుకుని సింగమాల పంచాయతీలో పర్యటించారు,సుపరిపాలనలో తొలిఅడుగు 4.1 పేరిట అన్ని నియోజకవర్గాల్లోనూ ప్రతి గడపకు వెళ్లి. కూటమి ఏడాది పాలనలో ఏంచేశారో సంక్షేమ పథకాలతో ఎటువంటి సుపరిపాలన అందజేశారో తెలియజేశారు, బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు జూలై 2 నుంచి ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధి వారి నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలిఅడుగు 4.1 పేరిట అన్ని నియోజకవర్గాల్లోనూ ప్రతి గడపా వెళ్లి ప్రజలకు ఈ ఏడాదిలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలతో పాటు పేదల సంక్షేమం, ఉద్యోగ కల్పన, ప్రాజెక్టుల పునరుద్ధరణకు .ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కేంద్రం ఇచ్చే వాటికి రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ అమలు, అన్న క్యాంటీన్లతో 5 రూపాయలకే నాణ్యమైన భోజనం, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు వంటి అంశాలను,తల్లికి వందనం,

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ, దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, 16,347 పోస్టులతో డీఎస్సీ, 8.5లక్షల మందికి ఉద్యోగ కల్పన దిశగా పారిశ్రామిక ఒప్పంద అంశాలు ప్రజలకు వివరిస్తున్నామని తెలియజేశారు,ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని కేంద్ర సహకారంతో ఎలా గాడిలో పెట్టామో,నియోజకవర్గాలు, గ్రామాల అభివృద్ధికి సర్కార్ ఎలా కృషి చేసిందో కరపత్రాల పంపిణీ చేస్తూ



ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు అంకయ్య చౌదరి ,రాష్ట్ర కార్యదర్శులు ,మండల పార్టీ మాజీ అధ్యక్షులు ముదిరాజ్ నాయుడు,పార్టీ పెద్దలు, క్లస్టర్ ఇంచార్జిలు ,క్లస్టర్ కోకన్వీనర్లు ,యూనిట్ ఇన్చార్జులు,భూత్ ఇంచార్జిలు గ్రామ కమిటీ అధ్యక్షులు మండల పార్టీ నాయకులు ,అనుబంధ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# అర్జున తపస్మాన్, అగ్నిగుండ మహొత్సవం ఏర్పాట్లు పర్యవేక్షణ

శ్రీకాళహస్తి,రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):

ద్రౌపది సమేత ధర్మరాజస్వామి అలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని ద్రౌపదీ దేవి కల్యాణోత్సవం బుధవారం ఉదయం వైభవంగా నిర్వహించారు.ద్రౌపది కల్యాణం కన్నుల పండువగా సాగింది. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని వేడుకను తిలకించారు. అనంతరం శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి, శ్రీకాళహస్తి దేవస్థానం డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డితో కలిసి 4వ తేదీ నిర్వహించే అర్జున తపస్మాన్ ,మరియు 6తేదీనా నిర్వహించే అగ్నిగుండ మహొత్సవానికి కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు, ఈ వేడుకలలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా పకడ్బందీగా పోలీసు వ్యవస్థతో గట్టి బందోబస్తు నిర్వహించేందుకు ఏర్పాట్లను పర్యవేక్షించారు.డి.ఎస్.పి నరసింహమూర్తి మాట్లాడుతూ. శ్రీకాళహస్తి దేవస్థానం అనుసంధానమైన ద్రౌపతి సమేత ధర్మరాజుల స్వామి దేవస్థానం నందు జూన్ 27వ తేదీ నుంచి జూలై 09వ తేదీ వరకు నిర్వహింపబడే బ్రహ్మోత్సవాలు, అత్యంత ముఖ్యమైన ఘట్టాలు 4వ తేదీ అర్జున తపస్మాన్ మరియు ఆరవ తేదీన నిర్వహించే అగ్నిగుండ మహొత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు, ఈ నేపథ్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పగడ్బందీగా బందోబస్తు నిర్వహించేందుకు కార్యాచరణ చేపడుతున్నామని.. ఈ వేడుకలలో భక్త సమూహంలో కొంతమంది దొంగలు చేతివాటం చూపుతారని ,అలాంటి వారిపై పోలీస్ వ్యవస్థ గట్టి దృష్టి సారిస్తుందని అన్నారు , విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని ఆయన భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.





## చిన్న దోర్నాల చిన్న గుడిపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం




దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ఈ రోజు అనగా తేది :02.07.2025 న దోర్నాల మండలం లోని చిన్న దోర్నాల మరియు చిన్నగుడిపాడు గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా సహాయ వ్యవసాయ సంచాలకులు, వై పాలెం శ్రీ ఈ. వెంకట రమణ గారు పాల్గొని రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు ప్రభుత్వం అందించే పథకాల తో పాటు గా రైతులకు పంటల సాగు విధానం, ప్రత్యామ్నాయ పంటల గురించి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతు ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం పై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో %ూజుూ% చైతన్య కుమార్, %ాూూ% లు రాజేంద్ర ప్రసాద్, హరిజన నాయక్, మరియు చిన్న దోర్నాల చిన్న గుడిపాడు రైతులు పాల్గొన్నారు.

# సుపరిపానలో తొలిఅడుగులో పార్టీశ్రేణులు అడుగులేసి కదలాలి

ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): సుపరిపాలనలో తొలిఅడుగు తో గడప గడపకు సంవత్సరకాలంగా జరిగిన అభివృద్ధిని వివరించడంకోసం అధినేతలైన చంద్రబాబునాయుడు లోకేశ్ బాబు ఈ కార్యాక్రమం రూపొందించారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీవిభాగపు నాయకులు నలగాటి మల్లిఖార్జున నాయుడు తెలిపారు.




యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యలయంలో జరిగిన మీడియా సమావేషంలో ఆయన మాట్లాడారు. సంవత్సర కాలంలో రాష్ట్రంలో చంద్రబాబు అభివృద్దితో పాటు సంక్షేమ పథకాలతో పాలనను పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. బాబు బటన్ నొక్కలేదు అన్న ప్రతిపక్షపార్టీకి తల్లికి వందనంతో బాబుగారు నొక్కిన బటన్ దెబ్బకు గుండెలు జారిపోయాయని ఇక జన్మలో బటన్ ప్రశక్తి తెచ్చేధైర్యం చెయలేరని ఎద్దేవ చేసారు. నియోజకవర్గంలో గ్రామస్దాయినుంచి కార్యకర్తలు నాయకులతో పాటు పార్టీసభ్యత్వం తీసుకున్న ప్రతిఒక్కరు భాధ్యత వహించి సుపరి పాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునచ్చారు.

## ఆదరణ కేంద్రంలోబి.ఎం.ఆర్ జన్మదినవేడుకలు



(శుభోదయం న్యూస్) బిట్రగుంట:

బోగోలుమండలంలోనిమంగమూరుక్రాస్ రోడ్డు వద్దగలఎయిడ్స్ ఆదరణకేంద్రంలోబుధవారం ప్రముఖపారిశ్రామికవేత్త రాజ్యసభసభ్యుడుబీదమస్తాన్రావుజన్మదినవేడుకలుఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలోకావలిమాజీఏఎంసిచైర్మన్ దేవరాల సుబ్రహ్మణ్యంఅతిథిగాపాల్గొనికేకుకట్ చేసిఆదరణకేంద్రంలోని రోగులకుఅనాధలకుఅల్పాహారంపంపిణీచేశాడు.ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూబి.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరఫునఎన్నో సేవాకార్యక్రమాలుచేపట్టడంతో పాటుఅనేకపరిశ్రమలుస్థాపించి ఎంతోమందినిరుద్యోగయువతకుఉపాధిచూపుతున్నమస్తాన్రావు అందరిఆశీస్సులతోమరెన్నోజన్మదినాలుజరుపుకోవాలని ఆకాంక్షించాడు.పైకార్యక్రమంలో మద్దిబోయినశేషయాదవ్,కావలి శ్రీనివాసులు,ఆనంద్,మదన్, బలరామయ్యతదితరులు పాల్గొన్నారు.

# సైదాపురం వద్ద రోడ్డు ప్రమాదం

నెల్లూరు, జిల్లా ప్రతినిధి - శ్రీనివాసులు శుభోదయం న్యూస్ : సైదాపురం గ్రామ సమీపంలోని భారత్ పెట్రోల్ బంక్ వద్ద బైక్ ను ఢీ కొన్న కారు.క్షతగాత్రుడు గూడూరు రూరల్ మండలం చెమిర్తి గ్రామానికి చెందిన మల్లి. శ్రీనివాసులుగా గుర్తింపు.చికిత్స నిమిత్తం శ్రీనివాసులు 108 ద్వారా గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు.



# ప్రైవేటు స్కూల్ వద్దు..ప్రభుత్వ బడే ముద్దు...

## ప్రైవేట్ స్కూల్ బస్సులను అడ్డుకున్న గ్రామస్తులు...









రేగొండ: మండలం రిపోర్టర్ మంతెన సురేష్ (శుభోదయం న్యూస్) రేగొండ మండలంలో తిరుమలగిరి గ్రామంలో యువకులు, వివిధ పార్టీ నాయకులు,గ్రామస్తులు బుధవారం ప్రైవేట్ స్కూల్ బస్సులను గ్రామంలోకి రాకుండా అడ్డుకున్నారు.ప్రైవేట్ స్కూల్స్ వద్దు. ప్రభుత్వ బడే ముద్దు అంటూ పలు స్లోగాన్ లతో స్కూల్ బస్సులను ఆపి నిరసన వ్యక్తం చేశారు.గ్రామంలోని విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా గ్రామ ప్రభుత్వ పాఠశాల లోకి పంపి విద్యను అభ్యసించే లా విద్యార్థుల తల్లిదండ్రులు ముందుకు రావాలని కోరారు.వేలకు వేలు ఫీజులు చెల్లించి జేబులు గుల్ల చేసుకోవద్దని ప్రభుత్వ పాఠశాలలో అన్ని ప్రమాణాలతో కూడిన విద్యను అందించడానికి నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను కాదని ప్రైవేట్ పాఠశాలలకు పిల్లలను పంపించవద్దని విద్యార్థుల తల్లిదండ్రులను వారు కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ స్కూల్ చైర్మన్ ఊకంటి నిర్మల,ప్రైమరీ స్కూల్ చైర్మన్ మచ్చిక వసంత,నాయకులు నిమ్మల విజేందర్, రొంటాల వెంకటస్వామి,జున్నుపాల కుమారస్వామి,అకుతోట తిరుపతి, దేశ్మీ కిరణ్,మచ్చిక శివ శంకర్,గ్రామస్తులు కోడారి సురేష్,ఈర సతీష్,సుంకరి వినయ్,భాషబోయిన ఓదాకర్,లాంచాని శివ,సుంకరి శ్రీధర్,కుక్కల రమేష్, గంగదారి తిరుపతి, తదితరులు ఉన్నారు.

# జాతీయ ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైన పుట్టా మౌళ్య




విజయవాడ, శుభోదయం న్యూస్ : విజయవాడ నగరానికి చెందిన పొట్ట మౌళ్య ఇటీవల ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలోని డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ హాల్లో నిర్వహించిన తొమ్మిదవ రాష్ట్రస్థాయి అండర్ 10 బాలికల ఫెన్సింగ్ విభాగంలో సత్తా చాటి తృతీయ స్థానంలో నిలిచినట్లు వ్యాయామ ఉపాధ్యాయులు విజయ్ కుమార్ తెలిపారు. మౌళ్య జూలై 5వ తేదీ నుండి ఏడో తేదీ వరకు మహారాష్ట్ర రాష్ట్రంలోని నాసిక్ పట్టణంలో జరగబోయే తొమ్మిదవ జాతీయ బాలికల ఫెన్సింగ్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టుకి ప్రాతినిధ్యం వహించనుందని చెప్పారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ మౌళ్య అతి చిన్న వయసులోనే కత్తి క్రీడలో ప్రావీణ్యం పొందిందని భవిష్యత్తులో తప్పకుండా ఉత్తమ క్రీడాకారిణిగా ఎదుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా పొట్ట మౌళ్యని జిల్లాలోని పలువురు క్రీడా ప్రముఖులు, క్రీడా సంఘ నాయకులు అభినందించారు.

# సమ్మక్క సారలమ్మ మహా జాతర తేదీలు ప్రకటించిన పూజారులు

తెలంగాణ స్టేట్ బ్యూరో - కడిదల రామారావు (శుభోదయం న్యూస్): జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు జరగనున్న మహా జాతర. బుదవారం ప్రకటించిన మేడారం పూజారుల సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు.




28-01-2026 బుధవారము

సాయంత్రం 6 గం? లకు శ్రీ సారలమ్మ అమ్మవారు గద్దెకు వచ్చుట మరియు శ్రీ గోవింద రాజు, పగిడిద్ద రాజులు గద్దెలకు వచ్చుట

29-01-2026 గురువారము

సాయంత్రం 6 గం? లకు శ్రీ సమ్మక్క అమ్మవారు గద్దెకు వచ్చుట

30-01-2026

మ్రొక్కుబడుల సమర్పించుకొనుటకై

31-01-2026 శనివారము

సాయంత్రం 6 గం?లకు తిరిగి శ్ర నమ్మక్క సారలమ్మ అమ్మవారు మరియు గోవింద రాజు, పగిడిద్ద రాజులు తిరిగి వన:ప్రవేశం చేయుట జరుగుతుంది.

# రేగొండ ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్ కి ఎక్సెల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఉపకరణాల అందచేత....



రేగొండ మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించబడిన ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్ కి కొన్ని టేబుల్స్, చైర్స్ ,బెంచీలు ,వాటర్ డిస్పెన్సర్ కావాలని మెడికల్ ఆఫీసర్ హిమబిందు రేగొండ ఎక్సెల్ అసోసియేషన్ వారిని కోరడంతో స్పందించిన ఎక్సెల్ అసోసియేషన్ వారు ఇట్టి ఉపకరణాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి ఉపకరణాలను రేగొండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్టంగూరి మనోహర్ రెడ్డి అందించారు. ఆయన మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం మరియు విద్యకు సంబంధించి ఎలాంటి సహాయాలు అయిన చేయడానికి నేను ఎప్పుడూ ముందు ఉంటానని తెలియజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు గుండాల శంకర్ మాట్లాడుతూ రేగొండ మండల పరిధిలోని ప్రజా సంక్షేమం కోసం నిర్మించిన ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్ కి మెడికల్ ఆఫీసర్ అడిగిన ఉపకరణాలను అందించడం చాలా సంతోషంగా ఉందని తెలుపుతూ, గతంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ రేగొండ కి రెండు లక్షల విలువచేసే ఉపకరణాలను అందించిన విషయం గుర్తు చేశారు.. ఇట్టి కార్యక్రమంలో ఎక్సెల్ అసోసియేషన్ ఫౌండర్ కట్టంగూరి రాజేష్ రెడ్డి, అధ్యక్షుడు గుండాల శంకర్ , మెడికల్ ఆఫీసర్ హిమబిందు , పంచాయతీ కార్యదర్శి తుల్జా రాణి రేగొండ మరియు ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు

# పాఠశాలలో మత ప్రచారం చేస్తున్న కార్మెల్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి -

## -ఐక్య విద్యార్థి సంఘాలు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, శుభోదయం న్యూస్: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కార్మెల్ విద్యాసంస్థలు చేస్తున్నటువంటి మత ప్రచారాలు అడ్డుకోవాలని కోరుతూ మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఐక్య విద్యార్థి సంఘాలు (టివియువి,జెవిఏస్)గా ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ అన్ని మతాలను గౌరవిస్తూ విద్యా బోధనలను బోధనలు చేయాల్సినటువంటి పాఠశాలల్లో ఒక మతానికి సంబంధించినటువంటి విషయాలను విద్యార్థులపై రుద్దడాన్ని ఐక్య విద్యార్థి సంఘాలుగా ఖండిస్తున్నామన్నారు. పాఠశాల యాజమాన్యం తమ మతాన్ని అందులో చదువుతున్నటువంటి అన్ని మతాల విద్యార్థులపై దౌర్జన్యంగా రుద్దడం పై విద్యా శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టివియువి, జెవిఏస్ సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్ మరియు చీరాల వంశీ లు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ దాసరి కార్తీక్ కుమారుని పుట్టినరోజు వేడుక




పరకాల నియోజకవర్గం (శుభోదయం న్యూస్):

వరంగల్ జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కడిదల కట్ట స్వామి టీంఈరోజు న కాజీపేట్ వాస్తవ్యులు ఉమ్మడి వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి హారీలత కార్తీక్ యాదవ్ పుత్రుడు చిరంజీవి "3డి సుధమ్స్ మొదటి పుట్టినరోజు వేడుకలకు హాజరై చిరంజీవిని నిండు మనస్సుతో ఆశీర్వదించి కానుకను అందజేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వరంగల్ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కడుదల కట్ట స్వామి చెవ్వ మొగిలి యాదవ్ (కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు )కడారి శ్రీనివాస్ యాదవ్ (ఏఐసీసీ ఏంద్రోల్ సభ్యులు )కడిదెల రామారావు యాదవ్ (17వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ )వేల్పుల అనిల్ యాదవ్ (బి.సి నాయకులు )పసునూరి కుమారస్వామి (చిన్ని )17వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు )కత్తి నరేష్ (యూత్ కాంగ్రెస్ నాయకులు )పాల్గొన్నారు

# ప్రథమ వర్ధంతి మరియు దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు డా. పగడాల కాళీ ప్రసాద్





తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్): పరకాల నియోజకవర్గం పరకాల పట్టణం 22వ వార్డు మాజీ కౌన్సిలర్ కలనుపాక భద్రయ్య గారి తండ్రి కీర్తిశేషులు కులనుపాక రాజ వీరయ్య గారి ప్రథమ వర్ధంతి ( సంవత్సరీకము) మరియు ఇటీవల మృతి చెందిన ఆకుల రాజు గారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న పరకాల నియోజకవర్గం ప్రజలకు నాయకులకు బిజెపి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ కార్యకర్తలు ధైర్యం చెప్పడం జరిగింది

ఈ కార్యక్రమంలో బిజెపి పరకాల పట్టణ అధ్యక్షులు గాజులు నిరంజన్

పరకాల మాజీ కౌన్సిలర్లు

ఆర్పీ జయంతిలాల్

బెజ్జంకి పూర్ణ చారి

గురుమూర్తి శివకుమార్

పట్టణ ప్రధాన కార్యదర్శులు

సంగా పురుషోత్తం,

బిజెపి నాయకులు

మార్త బిక్షపతి

మేకల రాజా వీరు,

మహిళా నాయకురాలు వెనిశెట్టి శారద కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# విత్తన స్వయం సమృద్ధే లక్ష్యంగా రైతులకు నాణ్యమైన విత్తనాల పంపిణీ

## - చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



శుభోదయం ప్రతినిధి/ శంకర్‌పల్లి :

విత్తన స్వయం సమృద్ధే లక్ష్యంగా రైతులకు నాణ్యమైన విత్తనాల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. బుధవారం శంకర్‌పల్లి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, రైతులకు జాతీయ ఆహార భద్రతా మిషన్ పథకం కింద ఉచితంగా కంది విత్తనాల మినీ కిట్స్ - చిరు సంచులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్ కుమార్, సొసైటీ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, నాయకులు రామ్ రెడ్డి, చంద్రమౌళి, పాండు రంగారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవాణిది ఆత్మహత్య కాదు ప్రభుత్వ హత్య

## డా .పగడాల కాళీ ప్రసాద్ రావు



తెలంగాణ స్టేట్ బ్యూరో కడి దల రామారావు (శుభోదయం న్యూస్): పరకాల మండలంలోని మల్లక్కపేట సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల వసతి గృహంలో ఉరివేసుకొని బలవన్మరణం చెందిన ఏకు శ్రీవాణి కుటుంబాన్ని కలసి శ్రీవాణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆ భగవంతుడు వారికి మనోధైర్యం ఇవ్వాలని కోరుకుంటూ వారి కుటుంబానికిఆర్థిక సాయం అందించిన,బిజెపి రాష్ట్ర నాయకులు, పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డా .పగడాల కాళీ ప్రసాద్ రావు శ్రీవాణి ఆత్మహత్యకు గల కారణాలను సమగ్రంగా విచారించి దోషులను శిక్షించాలని గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు తగిన వసతులు ఏర్పాటు చేసి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది

శ్రావణి కుటుంబానికి బీజేపీ పార్టీ ఎప్పుడు అండగా నిలుస్తుంది కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పరామర్శించడం జరిగింది

# కందుకూరు నియోజకవర్గంలో సంవత్సరకాలంలో జరిగిన అభివృద్ధి మరియు సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తున్న టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు






కందుకూరు,
రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్ళి వారికి మొదటి ఏడాదిలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో మరియు కందుకూరు నియోజకవర్గంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృధి మరియు సంక్షేమం పనులను వివరిస్తూ, వారి సమస్యలను తెలుసుకున్న మండల పార్టీ అధ్యక్షులు క్లస్టర్ యూనిట్ బూత్ లెవెల్ ఇంచార్జ్ లు నియోజకవర్గ టిడిపి నాయకులు అనుబంధ విభాగాలు అధ్యక్షులుసంవత్సర కాలంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమాన్ని ప్రజలకు వివరించిన టిడిపి నాయకులు.నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వెళ్లిన టిడిపి నాయకులు వారి యోగక్షేమాలు అడిగి, వారికి అందుతున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారుపెన్షన్, తల్లికి వందనం మరియు ఉచిత గ్యాస్ పథకాలు వస్తున్నాయో లేదో ప్రజలను అడిగి తెలుసుకున్నారు.. మరియు ఏవైనా సమస్యలు ఉంటే తెలియజేస్తే ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ద్వారా సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తామని ప్రజలకు పార్టీ నాయకులు వివరించారు.ఈ కార్యక్రమంలో అన్ని మండల పార్టీ అధ్యక్షులు క్లస్టర్ యూనిట్ బూత్ లెవెల్ ఇన్చార్జిలు గ్రామ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# స్మార్ట్ గ్రామాల దిశగా కూటమి ప్రభుత్వం.

## - రాష్ట్ర టిడిపి ఆరోగ్య విభాగ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవి రామ్ కిరణ్.




కడియం, : స్మార్ట్ గ్రామాల దిశగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తుందని రాష్ట్ర టిడిపి ఆరోగ్య విభాగ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోరంట్ల రవి రామ్ కిరణ్ పేర్కొన్నారు. సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన కడియంలో ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్, రాష్ట్ర టిడిపి తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మార్గాని సత్యనారాయణతో కలిసి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటిలో ఉన్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని మై టిడిపి యాప్ లో వారి సమస్యలను నమోదు చేశారు. పేదరికానికి కూడా ముగింపు ఇచ్చేలా మద్దతు ధరలు, పంటబీమా, ఉచిత బోర్‌వెల్లు పెన్షన్లు, ఆరోగ్యశ్రీ, పీ హెచ్ సీల్లో మెరుగైన సేవలు విద్యార్థులకు విద్యా దీవెన, స్కూళ్ల ఆధునికీకరణ, మహిళలకు డ్వాక్రా బలోపేతం, ఉచిత రేషన్, మహిళా భద్రత, యువతకు స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ అవకాశాలు, తాగునీటి పథకాలు, గ్రామీణ రహదారుల అభివృద్ధి దిశగా రానున్న కాలంలో రాష్ట్రాన్ని మరింతగా అభివృద్ధి చేసేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని డాక్టర్ గోరంట్ల అన్నారు. ఇది మొదటి అడుగు మాత్రమేనని రాబోయే నాలుగేళ్లు అభివృద్ధి పథంలో తిరుగులేని ప్రయాణం చేస్తామన్నారు. ప్రతి సమస్యకు పరిష్కారమే లక్ష్యంగా ప్రతి ఇంటికీ అభివృద్ధే గమ్యంగా పని చేస్తామని అందుకు ఓటమి ప్రభుత్వం కృతనిత్యంతో ఉందని అన్నారు. తొలి అడుగులో భాగంగా వచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చెల్లుబోయిన శ్రీనివాసు, ముమ్మిడి దేవి నాగేశ్వరరావు, జల్ది కృపారావు, జిల్లా సెక్రెటరీ బండి నాగమణి, మండల మహిళా అధ్యక్షురాలు ముత్తాబత్తుల విజయ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# త్రుటిలో తప్పిన పెను ప్రమాదం.

**- కొబ్బరి చెట్టు 11 కెవి వైర్లపై పడి విరిగిన విద్యుత్ స్తంభం.**

**-తృటిలో తప్పించుకున్న ఇద్దరు యువకులు.**

ఆలమూరు, : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజక వర్గం ఆలమూరు మండలం మడికి గ్రామంలో 11 కేవి విద్యుత్ వైర్లపై కొబ్బరి చెట్టు పడటంతో విద్యుత్ స్తంభం విరిగి మడికి 216వ నెంబర్ జాతీయ రహదారి నుండి దుళ్ళ వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డుపై పడటంతో ఓ ఇంటి వద్ద నిలుచున్న ఇద్దరు యువకులపై వైర్లు పడడంతో గమనించిన ఇద్దరు యువకులు త్రుటిలో తప్పించుకున్న సంఘటన బుధవారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మడికి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు పని నిమిత్తం ఓ ఇంటి వద్ద నిలుచుని ఓ గృహిణి వద్దనుండి వివరాలు అడుగుచుండగా పెద్ద శబ్దంతో కొబ్బరి చెట్టు వైర్ల పై పడటంతో కింద నిలుచున్న యువకుడు ద్విచక్ర వాన పై ఉన్న యువకుడిని అప్రమత్తం చేయడంతో ఇద్దరు యువకులు ప్రాణపాయ స్థితి నుండి తృతిలో తప్పించుకున్నారు. అదే సమయంలో గృహిణి చిన్నారితో నిల్చుని ఉందని వారు కూడా అప్రమత్తమై తప్పించుకున్నారని తెలిపారు. కొబ్బరి చెట్టు వైర్లపై పడిన వెంటనే చొప్పెల్ల విద్యుత్ సబ్ స్టేషన్లో విద్యుత్



సరఫరా నిలిచిపోయిందని, విద్యుత్ సరఫరా ఆగకపోతే భారీ ప్రమాదమే జరిగి ఉండేదని స్థానికులు తెలిపారు. కాగా స్థానిక విద్యుత్ శాఖ సిబ్బందిచే ప్రమాద సమాచారం తెలుసుకున్న ఆలమూరు ఏఈ డీఎంకే దుర్గాప్రసాద్, ఎల్ ఐ సుబ్రహ్మణ్యం ఘటనా స్థలానికి చేరుకుని యుద్ధ ప్రాతిపదికపై స్తంభాన్ని ఏర్పాటు చేసి విద్యుత్ ను పునరుద్ధించారు.



కాలువ గట్టుపై ఉన్న కొబ్బరి చెట్లను తొలగించాలి.

కాగా కాలువ గట్టుపై ఒకవైపుకు ఒరిగి ఉన్న భారీ కొబ్బరి చెట్లను తొలగించాలని, చిన్నపాటి గాలి వేసినా కొబ్బరి చెట్లు విరిగి విద్యుత్ వైర్లపై పడి ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని, దీనిపై ఉన్నతాధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు దిష్టి సారించాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# ఆటో వాహన మిత్ర పథకం క్రింద రాష్ట్ర ప్రభుత్వం 20 వేల రూపాయలు ఇవ్వాలి

## - జిల్లా సిఐటియు నాయకులు రాయల్ల డిమాండ్..

వెలిగండ్ల:
ఆటో వాహన మిత్ర పథకం
క్రింద గత ప్రభుత్వం ఇచ్చిన పదివేలకు అదనంగా ఈ ప్రభుత్వం 20000 ఇవ్వాలని జిల్లా సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య అన్నారు. బుధవారం వెలిగండ్ల మండల ఆటో అండ్ ట్రాలీ వర్కర్స్ యూనియన్ రెండవమహాసభ తాతపూడి చెన్నారావు అధ్యక్షతన వెలిగండ్ల పోలేరమ్మ దేవస్థానం ప్రాంగణంలో జరిగినది. ఈ మహాసభకు జిల్లా సిఐటియూ నాయకులు రాయల మాలకొండయ్య పాల్గొని మాట్లాడుతూ, వెలిగండ్ల మండలంలో నాలుగు ప్రధాన ఏరియాలకు 70 ఆటోలు దాకా నడుస్తున్నాయని, వారికి ఎటువంటి జీవనోపాధి లేక ప్రైవేటు ఫైనాన్స్ కింద వడ్డీలకు తెచ్చుకొని ఆటోలు కొనుక్కొని నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారని అటువంటి వారికి ప్రభుత్వ పరంగా వాహన మిత్ర పథకం కింద 20000 ఆర్థిక సహాయం అందివ్వాలని, ఆటో వర్కర్స్ కి సామాజిక భద్రత కల్పించాలని ,క్రొత్త ట్రాఫిక్ రూల్స్ సవరించి పెంచిన పెనాల్టీలను తగ్గించాలని, ఆటోలకు పర్మినెంట్ స్టాండ్ ఏర్పాటు చేయాలని వారన్నారు. అనంతరం మహాసభలో కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. అధ్యక్షులు చెన్నారావు మాట్లాడుతూ, ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటో కార్మికులుపాల్గొని జయప్రదం చేస్తామని చెప్పటం జరిగినది . కమిటీ వివరాలుగౌరవ అధ్యక్షులు రాయల్ల మాలకొండయ్య ( సిఐటియు) రామలింగాపురం .అధ్యక్షులు తాతపూడి చెన్నారావు జిల్లెల్లపాడు, ప్రధాన కార్యదర్శి కసిరెడ్డి తిరుపతిరెడ్డి మొగళ్ళూరు, ఉపాధ్యక్షులు అన్నె బోయిన వెంకటేశ్వర్లు,(బాలాజీ). వెదుళ్ళ చెరువు,సహాయ కార్యదర్శిగా లింగాల సురేష్ జాల్లపాలెం, కమిటీ సభ్యులుగా ఆవుల మంద గురువులు నరసమాంబ పురం, షేక్ మస్తాన్వలి పందు వనాగులవరం,ఉప్పుటూరి కృష్ణ జాలపాలెం,నూనె వెంకటేశ్వర్లు చాకిరాల,శెట్టి శ్రీరాములు పాపయ్యపల్లి లను ఎన్నుకోవడం జరిగినది.



# పేదల మధ్య బిఎంఆర్ జన్మదిన వేడుకలు




కావలి
నెల్లూరు జిల్లా.... కావలిలో రాజ్యసభ సభ్యులు,డా. బీద మస్తాన్ రావు జన్మదిన వేడుకలు బి ఎమ్ ఆర్ అభిమాని మురళి ఆధ్వర్యంలో నిరుపేదల మధ్య నిర్వహించారు. రూరల్ మండలం సర్వాయపాలెం గిరిజన కాలనీ నందు జన్మ దినవేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బిఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆయన చేసిన సేవలను పలువురు ప్రశ్నించారు, ఆయన కావలికి మాజీ ఎమ్మెల్యేగా రాజ్యసభ సభ్యులుగా ఎంతోమందికి అందించారు అని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమానికి మాజీ ఏఎంసీ చైర్మన్ దేవరాల సుబ్రహ్మణ్యం విచ్చేసి కేక్ కట్ చేసి బీద మస్తాన్రావుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ కిరణ్,గాధంశెట్టి వేణుగోపాల్,పాదర్తి నాగరాజు,భాషా, టిసి మాల్యాద్రి,శ్రీనివాసులు, బీద అభిమానులు పాల్గొన్నారు.

# శుక్రవారం కరేడులో భూ సేకరణ పై గ్రామ సభ మండల తహసీల్దార్‌టి. శ్రీనివాసులు



ఉలవపాడు, జులై:-02
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు ఉలవపాడు మండలం, కరేడు గ్రామం నందు ఇండస్ట్రియల్ హాబ్ స్థాపనకై భూ సేకరణ కొరకు కరేడు గ్రామ సచివాలయం-1 లో 4 వ తేది శుక్రవారం రోజు మధ్యాహ్నం 3 గంటలకు గ్రామ సభ నిర్వహించబడును. కరేడు గ్రామ ప్రజలు ఈ గ్రామ సభ లో పాల్గొని తమ అభిప్రాయమును తెలియజేయవలసిందిగా తెలియజేయడమైనది.

# హెచ్ఆర్జెఏ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు నియమాకం



ఆలమూరు, : హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ జాతీయ కమిటీ జాతీయ చైర్మన్ నందం నరసింహరావు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంకు చెందిన దువ్వారపు వెంకట శివకుమార్, కోనసీమ జిల్లా అధ్యక్షులుగా పసలపూడి యర్రమట్టిపురంకు చెందిన కెవివి సత్య ప్రసాద్, కోనసీమ జిల్లా మీడియా సెక్రటరీగా ఆలమూరు మండలం పినపళ్ళకు చెందిన జివి రాజు లను ఏకగ్రీవంగా నియమించారు. హెచ్.ఆర్.జె.ఏ హక్కులకు విధేయతగా బాధ్యతలు నిర్వహిస్తామని తెలియజేశారు. మా యొక్క సేవలను గుర్తించి నియమించిన జాతీయ అధ్యక్షులు నందం నరసింహారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సర్వోదయ మండలి అద్వర్యంలో విస్తృత సేవా కార్యక్రమాలు...

## -కలెక్టర్ ని కలిసిన మండలి సభ్యులు...



కావలి,
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సర్వోదయ మండలి (సర్వ సేవా సంఘ్ అఖిల భారత సర్వోదయ మండలి అనుబంధ సంస్థ) ఆధ్వర్యంలో విస్తృతంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంబాబు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రవిబాబు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలని నెల్లూరు జిల్లాలో మరింతగా విస్తృతం చేస్తామన్నారు. సాంఘిక, వైద్య, సామాజిక సేవల్లో తమ సంస్థ ముందుంటుందని తెలిపారు. నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్ ని కలిసి తమ సంస్థ చేస్తున్న కార్యక్రమాలని వివరించి తమకు సహకారం ఇవ్వాలని వారు కోరారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీని కలెక్టర్ ఆనంద్ కు పరిచయం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ఆర్గనైజింగ్ కార్యదర్శులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తమ సంస్థ ఎల్లవేళలా అండగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లాలోని పల్లిపాడు లో ఉన్న "పినాకిని గాంధీ ఆశ్రమాన్ని" రాష్ట్ర కార్యవర్గ సభ్యులతో పాటు జిల్లా సభ్యులు సందర్శించి గాంధీజీకి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా నూతన కార్యవర్గ కమిటి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్. ప్రేమకుమార్, జిల్లా ఆర్గనైజర్ గాలి అంకయ్య, జిల్లా జనరల్ సెక్రెటరీ డా.యమ్ జి చంద్రశేఖర్, జిల్లా వైస్ ప్రెసిడెంటు ఆర్.రత్నరాజు,జాయింట్ సెక్రటరీ %వా%. వేదాంత కుమార్ తదితరులు పాల్గొన్నారు....

# టిడిపి కార్యకర్తను పరామర్శించిన టిడిపి యువ నాయకులు కందుల రోహిత్ రెడ్డి

తర్లుపాడు
తర్లుపాడు మండలం చెన్నారెడ్డిపల్లి గ్రామానికి చెందిన షేక్ వలి ట్రాక్టర్ ప్రమాదం వలన గాయం చెందాడు విషయం తెలుసుకున్న మార్కాపురం టిడిపి యువ నాయకులు కందుల రోహిత్ రెడ్డి చెన్నారెడ్డి పల్లి గ్రామం లో గల తన ఇంటి వద్ద గల షేక్ వలి ని పరామర్శించారు రోహిత్ రెడ్డి వెంట మాజీ కోప్షన్ షేక్ అఫ్రోజ్, కలజువ్వాలపాడు టిడిపి నాయకులు మేకల అచ్చిరెడ్డి,టిడిపి నాయకులు బొప్పరాజు శ్రీకర్ ఉన్నారు

